ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శనివారం 24 జనవరి 2026 www.prajaswaramdailly.com 2 PM

# డివైడర్‌పైకి లారీ..

## అబ్దుల్లాపూర్ మెట్ వద్ద ట్రాఫిక్ జామ్



**అబ్దుల్లాపూర్‌మెట్,ప్రజాస్వరం** బ్రేకులు ఫెయిలై ఓ లారీ డివైడర్‌పైకి ఎక్కింది. హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.లారీ నిలిచి పోవడంతో ఆ మార్గంలో ట్రాఫిక్ జామ్ నెలకొంది. దీంతో హైవేపై వాహనాలు నెమ్మదిగా సాగుతున్నాయి. క్రేన్ సాయంతో లారీని తొలగించే చర్యలను పోలీసులు చేపట్టారు.

# 'సైట్ విజిట్'పై దుష్ప్రచారం

## ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే యత్నం

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, ప్రజాస్వరం**

'సైట్ విజిట్ ' అనే నిబంధనను కోల్ ఇండియా 2018లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. దీని ప్రకారమే సింగరేణి 2021లో సైట్ విజిట్ ను తప్పనిసరి చేసిందన్నారు. 2018, 2021లో తాము అధికారంలో ఉన్నామా? అని ప్రశ్నించారు. సింగరేణి అనేది స్వయంప్రతిపత్తి సంస్థ అని, సంస్థలో ప్రతి నిర్ణయం మంత్రిమండలి వద్దకు రాదని చెప్పారు. ప్రజాభవన్ లో భట్టి మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు ఆత్మగా ఉన్న సింగరేణిపై కొన్ని కట్టుకథలు వస్తున్నాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. సింగరేణి ఉద్యోగుల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు.

"సైట్ విజిట్ అనే నిబంధన దేశంలో ఎక్కడా లేదన్నట్లు దుష్ప్రచారం చేశారన్నారు.. టెండర్లు రద్దు చేయకపోతే ప్రజల్లో అపోహలు పెరుగుతాయని వెంటనే రద్దుకు ఆదేశించానని చెప్పారు.. నైనీ కోల్ బ్లాక్ లకు బీఆర్ ఎస్ హయాంలోనే టెండర్లు పిలిచారన్నారు. సింగరేణిలో మొత్తం 25 కాంట్రాక్టులు జరిగితే.. 20 టెండర్లు బీఆర్ ఎస్ హయాంలోనే జరిగాయి" అని వివరించారు.



# టీహబ్ స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగాలి

## ఇతర ఆఫీసులు ఉండరాదు

## అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ ఆఫీసులను మార్చాలి

## సీఎం రేవంత్

**హైదరాబాద్,ప్రజాస్వరం**

టీహబ్‌ను స్టార్టప్‌ల కేంద్రంగానే కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ అంశంపై సీఎస్ రామకృష్ణారావుకు అమెరికా నుంచి ఫోన్ చేసి సీఎం మాట్లాడారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ కార్యాలయాలను టీహబ్‌కు మారుస్తున్నారనే వార్తలను ఖండించారు. టీహబ్‌లో ఇతర ఆఫీసులు ఉండకూడదని ఆదేశించారు. అలాంటి ఆలోచనలు అధికారులు విరమించుకోవాలన్నారు. అద్దె భవనాల్లోని ప్రభుత్వ ఆఫీసులను ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు.






# రాష్ట్ర గోపాలమిత్ర అధ్యక్షుడిగా సింగం రాజు

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):**

తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర అధ్యక్షుడిగా సింగం రాజు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు గోపాలమిత్ర అధ్యక్షుడు సింగం రాజు మాట్లాడుతూ.. గోపాలమిత్ర సభ్యులను కాంగ్రెస్ గవర్నమెంట్ రెగ్యులరైజ్ చేయాలని ఇంతకు ముందు ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ ఉంది. దానిని ఐదు లక్షల వరకు పెంచాలని వారు విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జి మల్లేష్ యాదవ్ గౌరవ అధ్యక్షులు శ్రీరాములు, మరియు చెరుకు శ్రీనివాస్ ఉపాధ్యక్షులు వెంకన్న, బొడ్డు కృష్ణ, రాఘవరెడ్డి, సిద్దిపేట గోపాలమిత్ర జిల్లా సభ్యులు ఉప కార్యదర్శి గౌరీ శంకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్, హరీష్ రావు భేటీ

**హైదరాబాద్, ప్రజాస్వరం**

మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్, హరీష్‌రావు భేటీ అయ్యారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ నేతలు సమావేశమయ్యారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ గురించి అడిగి కేసీఆర్ తెలుసుకున్నారరు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.

తాజా పరిణామాలు, సిట్ విచారణలపై పార్టీ తీసుకోవాల్సిన వైఖరి, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై కేసీఆర్ తో విస్తృతంగా చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు సమాచారం. చట్టపరంగా ఎలా ముందుకెళ్లాలి, రాజకీయంగా ఎలా స్పందించాలి అన్నదానిపై నేతలు అభిప్రాయాలు పంచుకునే అవకాశం ఉంది.



# మహిళా కానిస్టేబుల్‌ను కారుతో ఢీకొట్టిన గంజాయి గ్యాంగ్

## సౌమ్యకు న్యాయం చేయాలని కానిస్టేబుళ్ల ధర్నా

**నిజామాబాద్, ప్రజాస్వరం**

మహిళా కానిస్టేబుల్‌ను గంజాయి గ్యాంగ్ కారుతో ఢీకొట్టింది. శుక్రవారం అర్ధరాత్రి ఎక్సైజ్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా ఈ ఘటన జరిగింది. దీంతో ఎక్సైజ్ మహిళా కానిస్టేబుల్ గాజుల సౌమ్య తీవ్రంగా గాయపడ్డారు. నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో ఆమె చికిత్స పొందుతున్నారు. ఆమె కిడ్నీలు దెబ్బతిన్నట్లు వైద్యులు తెలిపారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఘటన అనంతరం పోలీసులు వాహనాన్ని వెంబడించి ఇద్దరు గంజాయి స్మగ్లర్లను అరెస్ట్ చేశారు. 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులను నిర్మల్ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. కానిస్టేబుల్ సౌమ్యను ఆస్పత్రిలో కలెక్టర్ ఇలా త్రిపాఠి పరామర్శించారు. మరోవైపు నిజామాబాద్ ఆబ్కారీశాఖ ఎస్‌హెచ్‌వో కార్యాలయం ముందు కానిస్టేబుళ్లు ధర్నా చేపట్టారు. గంజాయి ముఠా దాడిలో గాయపడిన సౌమ్యకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.






# జీ రామ్ జీ చట్టాన్ని కొనసాగించాలి

## మైలారం గ్రామ ఉపాధి కూలీల డిమాండ్

**గజ్వేల్ జనవరి 23 (ప్రజాస్వరం):**

మండలంలోని మైలారం గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన VB-GRAM -G చట్టాన్ని 100 నుండి 125 రోజులకు పొడగించినందుకు ఉపాధి కూలీలు హర్షం వక్త్యం చేశారని బీజేపీ వర్గల్ మండల్ అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నారు అని VBG RAM G చట్టాన్ని ఉపాధి హామీ కార్మికులు ఈ చట్టాన్ని కొనసాగించాలని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం VBG RAM G చట్టాన్ని రద్దు చేయాలని దుష్ప్రచారం చేస్తుందిని చెప్పారు.100 రోజుల పనిదినాలు 125 రోజుల పనిదినాలుగా చేసినందుకా లేకా 197 రూపాయల వేతనాన్ని 307 రూపాయలుగా పెంచినందుక అని హెగేవా చేసారు.పేద ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందేలా మోదీ ప్రభుత్వం కొత్త చట్టాలు తీసుకువచ్చిందని చెప్పారు.మోదీ ప్రభుత్వం ఏ మంచి చట్టం తీసుకొచ్చినా కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడుతోందని, అందుకే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కనుమరుగవుతోందని విమర్శించారు.జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉన్న 100 పని దినాలను 125 రోజులకు మోదీ గారి ప్రభుత్వం పెంచిందని, దీనివల్ల కాంగ్రెస్ నాయకులకు ఏం నష్టం జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాల పాలనలో జాతీయ ఉపాధి హామీ పథకానికి 3 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే, మోదీ గారి ప్రభుత్వం కేవలం 9 సంవత్సరాలోనే 9 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు. 'వీబీజీ రామ్ జీ' అనే పేరు కాంగ్రెస్ ను కలవరపెడుతోందని అన్నారు.మహాత్మా గాంధీ గారు కలలు కన్న రామరాజ్యం కాంగ్రెస్ కు నచ్చడం లేదని, గాంధీజీ సమాధిపై ఉన్న "హే రామ్" అనే మాట కూడా వారికి ఇష్టం లేదని వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ పార్టీ ఆలోచనా విధానం సంకుచితంగా మారిందని విమర్శించారు.సమాజంలో మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతోనే 'వీబీజీ రామ్ జీ' అనే పేరు పెట్టామని తెలిపారు.ఈ బుటక ప్రచారాన్ని కాంగ్రెస్ పార్టీ వాళ్ళు మార్చుకుని ఆరోపణలు కాకుండా,అభివృద్ధి కి తోడ్పడాలీ అని అన్నారు . మనకు ఎప్పుడు అన్న గా ఏ ఆపద వచ్చిన మన మెదక్ పార్లమెంట్ వర్యులు మాధవనేని రఘునందన్ రావు ఉన్నారు అని చెప్పారు.ఈ కార్యక్రమానికి మండల మాజీ ఉపాధ్యక్షులు ఎర్రవాడ ప్రవీణ్,గ్రామ బూత్ అధ్యక్షులు నర్ర రవి, లింగ నరేష్ లింగ భాను దండు విఠల్ ,గడ్డం హరీష్ ,కనకయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు



